విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## కార్మికుల జీతాలు పెరిగేలా ప్రణాళికలు

### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్ :** పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కార్మికుల్లో పెంచే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశర చేశారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ రూపకల్పన చేయాలని సూచించారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు పెరిగేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కార్మిక శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు విదేశాలకు వెళ్లి ఆదాయాలు ఆర్జించేలా చూడాలని చెప్పారు. 'నైపుణ్యం' పోర్టల్‌కు అనుసంధానించడంతో పాటు.. వారు వివిధ కోర్సులు అభ్యసించి విద్యార్హతలు సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్షకు మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.


సంపుటి : 14 ● సంచిక : 25 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-


## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనుల...నినాదాలు..చివరకు వాకౌట్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్:** వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై

మిగతా 2వ పేజీలో..



## కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల



**అనంతపురం,ఫిబ్రవరి5 చట్టం న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో

మిగతా 2వ పేజీలో..

## గ్రూప్-1 తీర్పుతో ఊరట

### అభ్యర్థులకు సిఎం అభినందన

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్ :** గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా

మిగతా 2వ పేజీలో..

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్‌ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్:** తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్‌ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో

మిగతా 2వ పేజీలో..

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర



- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి
- శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు
- తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కనీస పాశ్చాత్తాపంల లేకుండా విమర్శలు
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం
- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**అమరావతి,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్ :** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ

మిగతా 2వ పేజీలో..

## కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే

- ఆర్గానిక్ నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు
- తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు



**అమరావతి,ఫిబ్రవరి5 చట్టం న్యూస్:** శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన

మిగతా 2వ పేజీలో..

## ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్‌ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు

**కరీంనగర్,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్:** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ. 17,442 కోట్లు ఖర్చు చేశామని

మిగతా 2వ పేజీలో..



## ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి

- నీటి సంరక్షణ మన అందరి బాధ్యత
- సమర్థంగా నీటిని వినియోగిస్తే కరువు రాదు
- సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్ :** ప్రతి ఎకరాకు నీరిచ్చేలా నీటి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నీటి భద్రత అందరికీ కావాలి.. కానీ, సంరక్షణను చాలా మంది పట్టించుకోవటం లేదన్నారు. రాష్ట్రంలోని 40 జీవనదుల నీటిని సమర్థంగా నియోగించుకుంటే కరవు అనేదే ఉండదని చెప్పారు. అమరావతిలో జరిగిన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పరుగెత్తే నీటిని నిలపండి, నడిచే నీటిని జలాశయంగా మార్చండి.. భూగర్భ జలాశయంలో నీటి నిల్వ పెరిగేలా చూడాలని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను రైతు సానుకూలప్రదేశ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. సాగునీటి సంఘాలకే నామినేషన్ కింద పనులు ఇస్తున్నందున.. ప్రతీ ఎకరాకూ నీరిచ్చేలా పనిచేయాలని సూచించారు. నీటి సంఘాల పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన పనులకు కూడా చెల్లింపులు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నీటి పన్నులు కూడా వసూలు చేసుకుని సమర్థంగా కాలువల నిర్వహణ చేసుకోవచ్చని

మిగతా 2వ పేజీలో..

## భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం



**అమరావతి,ఫిబ్రవరి 5 చట్టం న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల

**మొదటి పేజీ తరువాయి..**

షర్మిలను ఘనంగా సన్మానించారు. తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి

**మొదటి పేజీ తరువాయి..**

వెల్లడించారు. 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించామని గుర్తు చేశారు. సరైన సమయానికే రబీ, ఖరీఫ్ సాగు కోసం నీరు ఇచ్చేలా ప్రణాళిక చేద్దామని పిలుపునిచ్చారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. తద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. రైతులు ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నీటి వినియోగదారుల సంఘాలు కూడా వివిధ బాధ్యతలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచే బాధ్యతతో పాటు కాలువలు, ప్రాజెక్టుల ద్వారా నీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 తీర్పుతో ఊరట

**మొదటి పేజీ తరువాయి..**

మీరు నియమితు లయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

**మొదటి పేజీ తరువాయి..**

కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మొకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


# 1వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తిరుపతి నాయక్ ఇంటింటా ప్రచారం.



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఫిబ్రవరి 05 చట్టం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తిరుపతి నాయక్ విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో నేరుగా మమేకమై, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధిపై తన దృష్టి, ప్రణాళికలను ప్రజలతో పంచుకున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ. పేదల జీవితాల్లో ఈ పథకాలు తీసుకొస్తున్న మార్పును తెలియజేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఒకటో వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, ఏనుగుల రాకేష్ రెడ్డి,



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 5, చట్టం న్యూస్, :** మున్సిపల్ ఎన్నికల్లో తప్పిదం చేయకుండా బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మరిపెడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో మాట్లాడుతూ కేసీఆర్ రైతులకు ఎరువులు సకాలంలో అందజేస్తూ ఇబ్బందులు లేకుండా చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కోసం రైతులు బారులు తీరు తున్నారని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నీరు సరఫరా చేసి మహిళల ఇబ్బందులను తీర్చాలని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలోజరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నేడు ప్రజలు గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తామని అంటున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటజ్ఞా తప్పి, ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, అనాథలను ఆదుకుంటున్నామని ప్రచారం చేశారని అభివృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరిని ఆదుకున్నారని ప్రశ్నించాడు. కేసులు పెడతామని భయభ్రాంతులకు కూడా చేస్తే ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు మాజీ సర్పంచి హరినాయకు గడ్డం వెంకన్న జిల్లా నాయకులు తేజవత్ రవీందర్ నాయక్ పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంక కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు.
తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

**మొదటి పేజీ తరువాయి..**

కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

**మొదటి పేజీ తరువాయి..**

ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం అని చంద్రబాబు అన్నారు.

# కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే

**మొదటి పేజీ తరువాయి..**

తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# మధిర 'ప్రజా కోర్ట్'లో కాంగ్రెస్ పాపాల చిట్టా

- బీజేపీ సంచలన 'ఛార్జ్‌షీట్' విడుదల!
- 12 ఏళ్లు ఆగం.. రెండేళ్లు మోసం.
- మధిరలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలపై బద్ధం మహిపాల్ రెడ్డి ఫైర్
- అధికారం మారింది కానీ మధిర తలరాత మారలేదు... కాంగ్రెస్ హామీలన్నీ నీటిమూటలే.
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.
- మధిర మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ సమరశంఖం పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ఛార్జ్‌షీట్ అస్త్రం.



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 5. :** గత 12 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మధిర అభివృద్ధి కుంటుపడితే, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మధిర మున్సిపాలిటీ ప్రజలు పూర్తిగా మోసపోయారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మధిర మున్సిపాలిటీలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అభ్యర్థుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు ఏమయ్యాయని నిలదీశారు. పద్నాలుగేళ్లుగా రెండు పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీశాయే తప్ప, మధిర ముఖచిత్రాన్ని మార్చలేకపోయాయని మండిపడ్డారు. ఈ వైఫల్యాలను ఎండగడుతూ "మధిర ప్రజా కోర్ట్ లో బిజెపి ఛార్జ్ షీట్" ను ఆయన ఘాటుగా విడుదల చేశారు. మధిర మున్సిపాలిటీ కేంద్రంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలే అస్త్రంగా బీజేపీ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన ఛార్జ్‌షీట్ ద్వారా కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల డొల్లతను బద్దం మహిపాల్ రెడ్డి బయటపెట్టారు.

### హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఈ సమావేశంలో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, మధిర ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి వంటి కనీస అవసరాలను తీర్చకుండా ప్రజలను మరోసారి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. "ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీ దోషిగా నిలబడింది. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు. అభివృద్ధిని కాంక్షించే బీజేపీ వైపు చూస్తున్నారు," అని ఆయన స్పష్టం చేశారు.

### బీజేపీతోనే మధిర అభివృద్ధి

ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనను ప్రజలు చూశారని, అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మధిర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి మధిరలో కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్న అంశాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మధిర ఎన్నికల ఇంచార్జ్ కపిలవాయి రవీందర్, రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ దొంగల సత్యనారాయణ, నాయకులు గల్లా సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, వీరవల్లి రాజేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఇల్లందు మున్సిపాలిటీ 13వ వార్డు ఎన్నికల ప్రచారంలో మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి05 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా పారదర్శకమైన పాలన అందిస్తుందని, కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణకు అభివృద్ధి సాధ్యమవుతుందని, పల్లెలు కాకుండా పట్టణాభివృద్ధి ని దృష్టిలో పెట్టుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాల్సిందిగా, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ ను గెలిపించవలసిందిగాఇల్లందు మున్సిపాలిటీ ఓటర్ల కు మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నాడు ఇల్లందు మున్సిపాలిటీ 11, 12, 13 ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాలుగా తెలంగాణను నిలువు దోపిడీ చేసిందని, పేద ప్రజలను కార్మికులను కర్షకులను, రైతులను అనేక రకాలుగా మోసం చేసిందని, గతంలో గెలిచిన ప్రజా ప్రతినిధులు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ఇల్లందు మున్సిపాలిటీ లో ఇసుక మాఫియా భూ అక్రమ దందాలు చేపట్టారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శీనన్న అండతో మన ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ తో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థకోసం ఈ సంవత్సరం జనవరిలో 3.17 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని, మౌలిక వసతుల ఏర్పాటు కోసం దాదాపు 9 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని మల్లి బాబు యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 11,వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి,12వ వార్డు అభ్యర్థి రంపా రమ్య, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,గింజల నర్సిరెడ్డి, రాశీరెడ్డి జగన్నాథరెడ్డి దమ్మాలపాటి సత్యం, నల్లమోతు లక్ష్మయ్య, వెంకట నరసయ్య, తోటకూరి శివయ్య గుజ్జర్లపూడి రాంబాబు, బొల్లి రాజు శంకు వారి సోను, మాలోత్ రాజేష్, శ్రీరాముల రాంబాబు, శంకువార్ మోహన్ లాల్, ఈశ్వర్ లాల్, బక్కతట్ల వెంకన్న మద్ది జంపయ్య, నన్నే పోయిన రవి ఈర్ల యాదగిరి యాదవ్, రాజబోయిన వెంకన్న, రాజు, శంకువార్ రాము, రాపర్తి రాజు మడుగు భాస్కర్, మడుగు సరళ ఆశా బాయి, సీత పాశి, దేవరకొండ లావణ్య ధనలక్ష్మి పాశి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 4వ వార్డు అభివృద్ధికై వడ్డేపల్లి యాదగిరిని గెలిపించండి


**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ**



**భూధన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 05 (చట్టం ప్రతినిధి) :** మున్సిపాలిటీ ఎన్నికల్లో 4వ వార్డు అభివృద్ధికై సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారినే గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోచంపల్లి పట్టణంలోని 4వ వార్డు నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు దేశాన్ని, రాష్ట్రాన్ని, మున్సిపల్ పట్టణాలను ఏలిన పార్టీలు అభివృద్ధి మరిచి మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపించాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటిదాకా పరిపాలన చేసిన పార్టీలు ఎందుకు పట్టణాలను అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు..? 74వ రాజ్యాంగ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొందని అందులో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ, విద్యా పరిరక్షణ, గృహ నిర్మాణము, రవాణా, మౌలిక వసతులు తీర్చవలసిన బాధ్యత ఆయా స్థానిక సంస్థలపైనే ఉంటుందని తేల్చి చెప్పారని కానీ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు వీటిని గాలికి వదిలాయని విమర్శించారు. పోచంపల్లి పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. పట్టణంలో ఏ వార్డు చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు, వీధి లైట్లు లాంటి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని తెలిపారు. ప్రధానంగా 4వ వార్డులో ఎక్కువ శాతం దళితులు, పేదలు నివసిస్తున్నారని వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఉపాధి, మురికి కాలువలు, సీసీ రోడ్లు లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని, వార్డును ఆనుకొని స్మశాన వాటిక ఉన్నదని దానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇరుకు రోడ్లతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు.వార్డులో ఉన్న ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే నిరంతరం ప్రజల ఉండి ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారినే వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ కోరినారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు పోన్నమోని కృష్ణ, బుగ్గ లక్ష్మయ్య, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం, గుర్ర బాలయ్య, నల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ జెండా 11 వ వార్డ్ గెలుపు దిశగా ఆగే రాము.

- 11 వ వార్డు ఓటర్లు గెలుపు తథ్యం అని చర్చ.
- కాంగ్రెస్ ప్రభుత్వానికి డిపాజిట్లు రావు ఆగే రాము.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు కౌన్సిలర్ గా బరిలో ఉన్న ఆగే రాము వుండగా. ఈ నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటే గ్రామమైన పట్టణాలైనా దేశాలైన సుభిక్షంగా ఉంటాయని కౌన్సిలర్గా తనకు అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పార్టీలకు సంబంధం లేకుండా తన ఇంటికి వచ్చి సహాయం కోరితే తన వంతు సహాయం అందించాలనే తపన ఉన్నదని ఒట్టి చేతులతో పంపొద్దు అనే ఉద్దేశంతో తన వంతు సహాయంగా అడిగిన వెంటనే ఆపద అంటే ఇచ్చు స్వభావం లక్షణం కలిగి ఉన్న ఉండాలని ఆ దేవుడు నాకు మరింత శక్తిని ఇచ్చాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మోసపూరిత హామీలను మీరు గమనిస్తూనే ఉన్నారు కాబట్టి అది గ్రహించి గత 10 సం లో బీ ఆర్ ఎస్ చేసిన అభివృద్ధికి నాంది పలికిన బీ ఆర్ఎస్ కి 11వ వార్డు కౌన్సిలర్ ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిపాజిట్ కూడా రావద్దని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు.అంతేకాకుండా 11 వ వార్డు ప్రచారంలో భాగంగా ప్రజల నాడి మొత్తం బిఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని విజయం తథ్యమని మెజార్టీ కోసమే ఎదురు చూస్తున్నానని ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేసుకుంటూ కారు గుర్తుకే ఓటేయాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి 25,000 విరాళం ఇచ్చిన టిడిపి జిల్లా నాయకులు వనమావాసు

**ఖమ్మం, బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 05 :** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చనగూడెం గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు మోరంపూడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ వ్యయంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా నాయకులు వనమా వాసు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు 25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా వారు సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఆధ్వర్యంలో బోరింగ్ ప్లాట్ ఫామ్‌ను ఏర్పాటు చేసిన జాయ్ లూసీ





**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిరబ్రవరి 05 :** గురువారం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద (పంపు) బోరింగ్ ప్లాట్ఫామును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# 17వ డివిజన్‌లో విస్తృత ప్రచారం నిర్వహించిన పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి

- స్వతంత్ర అభ్యర్థి వేముల చంద్రశేఖర్ కవిత గెలుపు ఖాయం
- అభివృద్ధికి మారుపేరు వేముల కవిత ,చంద్రశేఖర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 5 ,( చట్టం బ్యూరో ) :** కరీంనగర్ నగరపాలక సంస్థలోని 17వ డివిజన్లో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి స్వతంత్ర అభ్యర్థి వేముల కవిత చంద్రశేఖర్ కు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ అభివృద్ధి అంటే వేముల చంద్రశేఖర్ కవిత అని అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేసే నాయకులు అని వీరికి పట్టం ప్రజలు కట్టాలని గెలిపించాలని పేరుపేరునా కోరుతూ ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రజల మనిషిగా ఎన్నో రకాల సేవలు నిరంతరం వేముల కవితా చంద్రశేఖర్ చేస్తున్నారని వారిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం వితరణ.

**శేరె మహేష్-జ్యోతి దంపతుల పెండ్లి రోజు వేడుకలు..**



**ఎండపల్లి, ఫిబ్రవరి 5 చట్టం :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు యూనిఫాం పంపిణి చేసిన శేరె మహేష్–జ్యోతి దంపతులు ఈరోజు వారి పెండ్లి రోజు సందర్భంగా చర్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ యూనిఫాం అందజేసి వారి పెండ్లి రోజు వేడుకలను పిల్లలతో జరుపుకున్నారు అనంతరం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు సత్యం, కర్నకర్ గ్రామ సర్పంచ్,పడిదం మోగిలి,ఉపసర్పంచ్ అలుగం తిరుపతి, వార్డు మెంబరు జెల్ల శ్రీనివాస్, అదే రమన్న,అలుగం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీ 05వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చాపాల బాపు రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించండి...

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి .**





**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 5 (చట్టం న్యూస్) :** తొర్రూరు మున్సిపాలిటీ 05వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చాపాల బాపు రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 05వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చాపాల బాపు రెడ్డి గారి గెలుపు కోసం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తైన చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని తెలిపారు. 05వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే అధికార పార్టీకి ఓటు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చాపాల బాపు రెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకుడని వారు అన్నారు.. 05వ వార్డులో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 05వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం. వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

## గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న 14వ వార్డు ప్రచారం.

- వూపందుకున్న ప్రచారం
- బానోత్ లక్ష్మి బాలు నాయక్.






**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ /కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు లో కదం తొక్కిన ఓటర్ మహాశయులు బానోత్ లక్ష్మీ బాలు నాయక్ గెలుపు కోరుతూ ప్రచారం కొనసాగింది. బడి తండా నుండి మొదలుకొని స్థానిక గాంధీ సెంటర్ వద్దకు చేరుకున్న ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి. శీలం సతీష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుంచి బానోతు లక్ష్మీ బాలు నాయకులను అత్యధిక మెజార్టీతో చేయిగుర్తుపై ఓటు వేసి గెలిపించి అభివృద్ధి పథంలో వార్డును నడిపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అటువంటి అభివృద్ధి పనులను కళ్ళముందు చూపుతున్న వైనం ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు పట్టం కట్టిన ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు .ఈ సందర్భంగా ఓటర్ మహాశయులను లక్ష్మీ బాలు నాయకులు తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి 14 వ వార్డు నుండి తమను గెలిపించవలసిన ప్రార్థన అని ప్రచారం కొనసాగించారు. ఈ యొక్క కార్యక్రమంలో శేఖర్ దుశాంతు సంజయ్ రాములు బాలు సింగ్ పవన్ యువ నాయకులు కాంగ్రెస్ పెద్దలు స్థానిక నాయకులు మహిళలు మహిళ నాయకులు పాల్గొన్నారు.


## రీల్స్ మోజులో బైక్ విన్యాసాలు

### అదుపుతప్పి పడడంతో యువకుడు మృతి

**కడప,ఫిబ్రవరి 5 :** రీల్స్ మోజులో పడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కడపలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ముబారక్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. గతరాత్రి అతడు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై రీల్స్ చేస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాడు. ద్విచక్ర వాహనాన్ని పైకి లేపుతూ విన్యాసాలు చేశారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. ఈ ఘటనలో ముబారక్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప నగరంలో రీల్స్ మోజులో పడి చాలామంది బైక్‌లపై స్టంట్స్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గజ్వేల్ ఘనత చాటుదాం

- మళ్లీ బిఆర్ఎస్‌నే గెలిపద్దాం
- మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు పిలుపు



**సిద్దిపేట,ఫిబ్రవరి5:** కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎ÷-మెల్యే హరీష్‌రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే..? ఇప్పుడు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే..? ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా..? కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు. 'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకప్పుడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు

పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇప్పుడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు. 'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెప్పుకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ. 400 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు. 'మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నాడు. ఎవరికైనా వచ్చిందా..? ఫ్రీ బస్సు అని మగోళ్లకు డబుల్ టికెట్ కొట్టి, ఆడవాళ్లకు తిప్పలు పెట్టారు. పువ్వు గుర్తు వాళ్ళు ఎన్నడైనా ఒక్క రూపాయి పని చేశారా..? అక్షింతలు పంచడం తప్ప ఏమైనా చేశారా..? యాదాద్రి నరసింహ స్వామి గుడి కట్టింది కేసీఆర్. గజ్వేల్ వెంకటేశ్వర స్వామి గుడి, రామాలయం, శివాలయం అద్భుతంగా కట్టించింది కేసీఆర్. పనిచేసే వాళ్లకు ఓటేద్దామా..? అక్షింతలు వేసే వాళ్లకు ఓటేద్దామా..? కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పనిచేశారా..? ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు. చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డీ నువ్వు కేసీఆర్‌ని తిడతావా..? నీ మొఖానికి పండిన వడ్లు కొనే తెలివిలేదు. దళితబంధు బంద్ పెట్టి రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నావు. మన తెలంగాణను కాపాడు కోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలి. ఇప్పుడు గెలిచిన కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారు. రెండేళ్లలో వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే. ప్రజ్ఞాపూర్ గౌరవం నిలబడాలంటే బీఆర్ఎస్ గెలవాలి' అని చెప్పారు. వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లు పవన్ యాదవ్ విజయం యావత్ తెలంగాణకే గర్వకారణం...

**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 5 (చట్టం న్యూస్) :** బొల్లు పవన్ యాదవ్ విజయం యావత్ తెలంగాణకే గర్వకారణం అని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఛాంపియన్షిప్ పోటీలో విజయంతో గురువారం సొంతగడ్డకు వచ్చిన క్రీడాకారుడు తొర్రూర్ యాదవ ముద్దుబిడ్డ శ్రీ బొల్లు పవన్ యాదవ్ గారిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శాలువతో సత్కరించి ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత శ్రీ బొల్లు పవన్ యాదవ్ గారిని స్వాగతించి వారికి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

ఇదే స్ఫూర్తితో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, పెద్దగాని సోమయ్య ,కొలుపుల శంకర్, బసనబోయిన ఐలమ్మ యాదవ్, ముద్దసాని సురేష్ ,రాజేష్ యాదవ్, కొలుపుల రామచందర్ యాదవ్, బొల్లు మురళి యాదవ్, యర్రం రాజు యాదవ్, దేగ ఉదయ్ కుమార్ యాదవ్, మధుగాని కుమార్ యాదవ్,




మచ్చ దేవేందర్, మందపురి శ్రీధర్, మర్క రమేష్ బానోత్ సోమన్న, ఎండి బషీర్,పెద్ద సంఖ్యలో తొర్రూరు ప్రజలు, తొర్రూరు యాదవ మిత్రులు, క్రీడాభిమానులు ,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# నాబార్డ్ సహకారంతో మైక్రో ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం.

**పెగడపల్లి, ఫిబ్రవరి 05 (చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లె గ్రామంలోని పొన్న గుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో గల రాజారాం పల్లి గ్రామంలోని పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ రైతు ఉత్పత్తి దారుల సంఘం లోని 30 మంది మహిళ రైతులకు డైరీ మేనేజ్మెంట్ మరియు డైరీ ప్రాసెసింగ్ పాల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారీ విధానాలను వెటర్నరీ యూనివర్సిటీ నుండి విచ్చేసిన డాక్టర్ సతీష్ కుమార్ పాలకోవా మరియు పన్నీరు నెయ్యి కోవా బాసుంది కలకంద లస్సీ సదాకోవా గులాబ్ జామ్ మొదలైన వాటిని నేర్పించడం జరిగినది అలాగే డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ రైతులకు పశువుల యజమాన్య పద్ధతులను మరియు దాన పశుపోషణ పశు గ్రాసాలలో బౌవర్సికాలు ఏకవర్సికాలు పప్పు జాతి మరియు కాయ జాతి గ్రాసాల గురించి వివరించడం జరిగింది వీటిలో ఏంటి సూపర్ నేపియర్ బీఎన్హెచ్ 11 పూలే గున్వంత్ హైబ్రిడ్ నేపియర్ రెడ్ నేపియర్ బుల్లెట్ నేపియర్ తైవాన్ గ్రాస్ ఇవి బౌవార్షిక కాయ జాతి గ్రాసాల గురించి తెలిపారు పప్పు జాతి గ్రాసాలు ఎడ్జ్ లోషన్ అలసంద పిల్లి పెసర లూసర్ దర్శి అవిషా వీటిని ఏక వార్షిక పప్పు జాతి పశుగ్రాసాలు ఉపయోగించడం ద్వారా పశువులలో పాల ఉత్పత్తి పెంచడంతోపాటు పశువుల ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు వీటి ద్వారా ఫ్యాట్ కూడా ఎక్కువగా వస్తుంది ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది అని వివరించడం జరిగింది. జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ ముడి పాలధార విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి బయటి మార్కెట్లో పొన్నగుట్ట డైరీ ఎఫ్పీ ఓ ద్వారా మార్కెటింగ్ చేయడంతో పాటు వాటికి బ్రాండింగ్ ప్యాకింగ్ కూడా ఉండాలి అలాగే టి ఎస్ ఎస్ ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలి అని తెలిపారు ఉత్పత్తులను క్వాలిటీగా మంచి నాణ్యత ప్రమాణాలతో తయారీ విధానాలను ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎక్స్పర్ట్స్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రజిత గారితో పాటు జనవికాస కోఆర్డినేటర్ రాజు పొన్నగుట్ట పిఓ చైర్మన్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వీరితో పాటు 30 మంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు







# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

**6వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి నరసింహ**



**భూదాన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 05 (చట్టం ప్రతినిధి) :** పురపాలక ఎన్నికల ప్రచారంలో 6వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి నరసింహ ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా . 6వ వార్డులో ప్రతి సమస్యలకు , ప్రజలకు అండగా ఉంటానని ఇంటింటి ప్రచారం నిర్వహించారు . కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ కర్నాటి వరలక్ష్మి పాండు , వేముల సుమన్ గౌడ్ , కర్నాటి విగ్నేష్ , కర్నాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు హాజరైన బోయిన వేణు..

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 05 :** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో బోయిన హుస్సేన్-లక్ష్మి దంపతుల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు హాజరై చిన్నారులు వైష్ణవి,దనేష్,అభినేష్ లను ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. సూరేపల్లి ప్రేమ్ కుమార్... మరియు గ్రామ పెద్దలు నంబూరి రామారావు బైరు లక్ష్మీనారాయణ బోయిన రేణుకా రావు నంబూరి నరేందర్ కోసూరు సత్యం బోయినబ్రహ్మం పందిటి నరసింహారావు తీగ రామయ్య బల్లి వీరయ్య బోయిన రమేష్ మాతింగి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు



చట్టం సాహితీ లోకం 95814 19999

## తూర్పు కిరణం



తూర్పు కిరణం తాకి వేకువ అయ్యింది
ఉదయ కిరణం తాకగానే అన్నింటిలో చైతన్యం మొదలయ్యింది
పక్షులు గూళ్లను వదిలి ఆహారం కోసం ప్రయాణం
కిరణం తాకగానే చెట్లలో కిరణజన్య సంయోగ క్రియ మొదలవుతుంది
సూర్యకిరణం అంటేనే ఆరోగ్యానికి చిహ్నం
కొంగ్రొత్త ఆశలతో వెలిగే ఆశాకిరణం
జగతిలో జీవజాతికి చైతన్య కిరణం
ప్రణాళికాబద్ధంతో సాగే చక్కటి గుణం
మానవాళికి ఆదర్శంగా ఉండే ఈ కిరణం
తూర్పు కిరణమే సృష్టికి మూలం
మునులు చేసేవారు సంధ్యా స్నానం
స్నానం ముగించుకుని చేసేవారు సూర్య నమస్కారం
ఉదయపు కిరణములో డి విటమిన్ పుష్కలం
పొలం పనులకు చక్కటి ప్రోత్సాహం
సూర్యకిరణమే లేకుంటే ఉండదు భూమి మీద ఎటువంటి జీవనం

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

## నాకు పెళ్లి ఎందుకు కావట్లేదు...!




అది రెండు పదుల వయస్సు
ఎన్నో పెళ్ళి సంబంధాలు
వెతుక్కుంటూ వచ్చాయి
నన్ను కోరుకొన్నాయి
వారి ఇంటికి రమ్మన్నాయి
ఆత్మీయత పెంచుకోమన్నాయి.
కానీ అప్పుడు తెలియలేదు
అవకాశాలు చేజారుతాయని.
డబ్బు కోసమని
పనుల కోసమని
ప్రతిష్ట కోసమని పెళ్లి వదులుకొంటే
పోయేది అవకాశం
ఓ గొప్ప అవకాశం.
మూడు పదుల వయస్సు
పెళ్లి కోసం ఆరాటం
జీవిత పోరాటం
పట్టించుకొనే వారు లేరు
పెళ్లి చేసేవారు లేరు.
వయస్సు కరిగిపోతుంది
బాధ పెరిగిపోతోంది.
నాలుగు పదుల వయస్సు
పెళ్లి కోసం ఎదురుచూపులు
ఎండ మావుల ఆశలు
మిగిలే నిరాశలు
వస్తున్నాయి ఒంటరి వ్యాధులు
జ్ఞాపకాల గుర్తులు.
దూరదృష్టి కావాలి
అదృష్టం అందుకోవాలి.
సమయం ఉన్నప్పుడే
మంచి బంధాన్ని నిలుపుకోవాలి
కాళ్ళ తన్నుకొంటే
మొగ్గ వాడిపోయినట్లే
ఆకులు రాలిపోయినట్లే
మిగిలేది ఒంటరితనమే
అనాథ జీవితమే.!
తగు సమయానికి పెళ్లి నిరాకరించకు.
బంధాన్ని చేజార్చుకోకు.
అలసత్వం ప్రదర్శించకు
చివరకు భ్రాంతి పొందకు.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం



చట్టం సాహితీ లోకం 95814 19999

## అక్షరాల ఇంద్రజాలం

అక్షర భ్రమలు ---
మనసు అద్దాల్లో మెరుస్తూ,
భావాల ప్రతిబింబాల్ని
అనంతంగా తిరిగే చక్రాలుగా మలుస్తాయి.

అక్షర స్వప్నాలు ---
నిద్రలేని కన్నుల్లోకి
నక్షత్రాల్ని దించి,
కవితల పూలవనాలు పూయిస్తాయి.

అక్షర కల్పనలు ---
కల్పవృక్షాల నీడలో
అనుభూతుల ఊయలలు ఊగి,
అసాధ్యాన్నీ సుసాధ్యం చేస్తాయి.

అక్షర పన్నాగాలు ---
సర్పిల వాక్యాల్లో
అర్థాల్ని బంధించి,
వేల భావాల్ని కూర్చుతాయి.

అక్షర స్మృతులు ---
కాలపు గడియారాల వెనుక
నిలిచిన చిరునవ్వుల్లా,
హృదయాన్ని మళ్లీ మళ్లీ తాకుతాయి.

అక్షర స్తుతులు ---
మౌనానికి మంత్రాలై,
వాక్కుకు వెలుగులై,
సృష్టిని ప్రశంసించే గానంగా మారుతాయి.

అక్షర వేటలు ---
అజ్ఞాన అరణ్యాల్లోకి దూకి,
సత్యాల్ని పట్టుకుని,
చైతన్యపు దీపాలు వెలిగిస్తాయి.

అక్షర యుక్తులు ---
తర్కానికి సౌందర్యాన్ని జోడించి,
బుద్ధికి భావాన్ని కట్టించి,
వాక్యాన్ని వజ్రంలా తీర్చిదిద్దుతాయి.


అక్షర సూక్తులు ---
చిన్న వాక్యాల పొదల్లో
జీవితపు సారాన్ని దాచి,
యుగాల్ని దాటించే దారులవుతాయి.

అక్షర రాతలు ---
కవికలంనుంచి జారి,
హృదయపు శ్వాసలై
కాలంపై చెక్కిన చిరునామాలవుతాయి.

అక్షర మాయాజాలం ---
నా కలం పలికిన క్షణం నుంచీ
భాషకు శ్వాస, భావానికి రూపం,
కాలానికి కవితగా మారుతుంది.


అక్షరమే నా ఆత్మ,
కవితనే నా గుర్తింపు ---
నా శ్వాస ఆగే వరకూ
ఈ అక్షర మాయాజాలం కొనసాగుతుంది.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## మన సంస్కృతి ఏమాయె



మరచుచున్నారు
మన సంస్కృతిని
మరిగి యున్నారు
పరసంస్కృతిని

కట్టుబొట్టు మాయమాయే
ఆచారములే మంటగలిసేబ,
మంచి పదార్థాలు విడిచి
నీచ పదార్థాల తినుటయే

ఆత్మయత మరచినారు
అమ్మనాన్నల విడిచేసి
పరదేశాలకు పరుగులిడి
పాశ్చాత్యుల అనుకరించిరి

కన్నవారిని మరచియు
జన్మభూమిని విడిచియు
పైసే పరమావదిగా నెంచి
వలసలు పోవుచుండిరి

కన్నవారి ఋణమును
జన్మభూమిపై మమకారం
మరచిరి నేడు ఎందరెందరో
ఎటుపోతోంది లోకమింక

మరచిరి మమకారాలు
కన్నవారినే చంపుచుండిరి
తలచితి కఠినత్వమును
ప్రేమలను తృంచుచుండిరి

ఇదేమి లోకామాయె దేవుడా
కనులుండియు అంధకారములో
అల్లాడుచుండిరి జ్ఞాన విహీనులై
దైవమా నీవే. రక్షించాలి లోకాన్ని

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

చట్టం సాహితీ లోకం 95814 19999

## అనిశ్చితం, ఈ జీవితం.



నేను ఎప్పుడూ కోరుకుంటూ ఉంటాను, నా జీవితం స్థిరంగా ఉండాలని,
నా భ్రమ తప్ప ఎత్తు పల్లాలు లేని జీవితం ఎక్కడ ఉంటుంది?
అసలు జీవితం మొదలైనప్పుడు ఏముంది , ఒక బిందువు తప్ప.
భూమి మీదకి అడుగు పెట్టినప్పుడు ఏమి తెలుసు? తెలియని దుఃఖం తప్ప.
ఆటపాటలలో ఒడిదుడుకులు అడుగడుగునా, గెలుపోటములు.
కవ్వింతలు , తుళ్ళింతలు. వెలిగే చిరునవ్వులు. అంతలోనే తెలియని విచారాలు.
ఏనాడు పూర్తిగా దక్కలేదు నేను కోరుకున్నది జీవితంలో. వియోగంతో వేదన.
ఏనాడు అనుకోనిది ఒక్కోసారి దగ్గరకు వచ్చి చేరుతుంది. చిత్రమైన ఘటన.
రాత రాసిన విధాతకు తప్ప, ఎవరికి తెలుసు మన మానవుల జీవితం?
అసలు మన నడత గురించి మనకే తెలియదు. దిశ దశ ఎప్పుడూ అనిశ్చితం.
భ్రమ పడుతూ ఉంటాము అంతా మన చేతిలోనే ఉంటుందని. ఇల్యూజన్.
ఎదురవుతుంది మన గురించి మనకే తెలియని చిత్రమైన పరిస్థితి. కన్ఫ్యూజన్.
సాధించాలి మనము మనసుపై పట్టును. చిత్రం ఏమంటే దాని చేతిలో బందీలము.
మన ఆలోచనలపై ఉండాలి కాసింత అదుపు. ఉండకూడదు నిలకడ లోపము.
చూడటానికి జీవితాలు అందమైన రంగుల కాగితాలు. ఊహాలోకం.
గడపటానికి అవే జీవితాలు నిత్యం బరువులు, బాధ్యతలు. వీడని శోకం.
అనవసరంగా పెట్టుకోవద్దు ఎప్పుడూ ఎక్కువగా ఎక్స్పెక్టేషన్.
ఉండాలి సదా, నీ జీవితంపై నీకు అవసరమైన క్యాలిక్యులేషన్.
నడిచే మానవుని జీవితం సుఖదుఃఖాలకు మధ్య, అర్థం కాని ఈక్వేషన్.
స్మిత ప్రజ్ఞత కలిగి, అరిషడ్వర్గాలపై అదుపు ఉన్నప్పుడు కలుగు రియలైజేషన్.
ఒడిదుడుకుల మధ్య జీవిత పయనం ఆగకుండా సాగాలి, లైఫ్ ఈజ్ ఎ మోషన్.
భూత భవిష్యత్, వర్తమానముల మధ్య మానవునికి ఉండాలి ఒక విజన్.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## బుద్ధి



బుద్ధి, జ్ఞానం అనేవి ఉంటాయి సకల జీవరాశుల్లో.
భగవంతుని వర ప్రసాదమే మన మేధోశక్తి.
విజ్ఞానాభివృద్ధికి దోహదపడేది మన బుద్ధి.
ఏదైనా సాధించాలంటే కావాలి బుద్ధి బలం.

మంచి, చెడు గుణాల తేడాను గుర్తించేందుకు దోహదపడేది బుద్ధి.
మన బాధలను అర్థం చేసుకొనేందుకు ఉపకరించేది బుద్ధి.
సమాజ శ్రేయస్సుకు వలయు మంచి నిర్ణయాలు తీసుకోవడానికి..
తగిన సూచనలు, సలహాలు ఇచ్చేది మనలోని ఉన్న బుద్ధి.
ఎత్తి క్లిష్ట సమస్యలకైనా మంచిగా పరిష్కార మార్గాలను చూపే దిక్సూచి బుద్ధి.

మనిషిని మనిషిగా తీర్చిదిద్దగల సమర్థత ఉన్నది బుద్ధి.
మనిషికి కావలసిన మంచి విచక్షణా జ్ఞానాన్ని అందించేది బుద్ధి.
మనలోనే ఆవేశ, అహంకారాలకు కళ్ళెం వేసి వివేకాన్ని నేర్పించేది బుద్ధి.
స్థిత ప్రజ్ఞతను నేర్పి మనిషిని మహోన్నతుడిగా మలిచేది బుద్ధి.
సత్యం వైపు అడుగులు వేయించేది బుద్ధి.

దుర్బుద్ధిని ఆశ్రయించడం ఎన్నటికీ శ్రేయస్కరం కాదు.
మానవ శ్రేయస్సుకు కావలింది సద్బుద్ధి మాత్రమే.
దొంగలు దోచుకోలేని ధనం బుద్ధి.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## తొలి పరిచయం... బంధాల అంతర్యం..?



ఎవరితో ఎవరు ఎప్పుడు
ఎందుకు ఎలా కలిసేది
కనిపించని ఆ దైవనిర్ణయమే
ఎడారిలో ఎండమావిలా
కొన్ని మాయాజాల పరిచయాలే

కలిసి జంటగా జతగా
కలకాలం నిలిచేవి కొన్ని
కారుమబ్బుల చాటున
దాగిన వెన్నెలబంధాలు కొన్ని

పూలతోటలై పరిమళాలు
వెదజల్లే పరిచయాలు కొన్ని
ముళ్ల పొదల్లా గుండెల్ని
గాయపరిచేవి కొన్ని

విషసర్పంలా ప్రాణాలు
హరించే పరిచయాలు కొన్ని
నరకపు వాకిళ్ళలా జీవితాన్ని
అంధకారంలో నెట్టేసేవి కొన్ని

అపార్థాల సెగలో కూలిపోయే
అనురాగపు కోవెలలు కొన్ని
విడాకుల విషాదంతో
ముగిసే ముళ్లబాటలే...

ఉడుకు వయసు ఉరకలెత్తే
యువతీ యువకుల బంధాలు
నీటి బుడగలాంటి ఆవేశంతో
ఆవిరైపోతాయి...అర్థాంతరంగా

అవసరానికి అల్లుకున్న
ఆర్థిక బంధాలన్నీ అశాశ్వతమే
ఎండకు ఎండిపోయే ఆకుల్లా
అవి రాలిపోవడం ఖాయమే

స్వచ్ఛమైన మనసుతో
ముడిపడిన స్నేహ బంధం
ఆకాశపు అంచుల నీలిమలా
ఆఖరిశ్వాస వరకు నిలిచిఉండు

బంధాలను పెంచేవాడు తృటిలో
తుంచేవాడు ఆ పరమాత్ముడే
గాలిమేడల్లా కూలిపోయే బంధాలు
ఈ మాయా లోకంలో కోకొల్లలు.

ప్రేమలైనా పెళ్ళిళ్లైనా
ప్రాణ స్నేహాలైనా గాలిలోని దీపాలే
కదిలే కరిగే మేఘాల్లా ఏ క్షణంలో
కనుమరుగౌతాయో ఎవరికెరుక..?

భార్యాభర్తల బంధమైనా
ప్రేమికుల అనుబంధమైనా
తీరని దాహంలా తలపించే
ఈ బంధాలన్నీ అశాశ్వతమే.

చివరికి మిగిలేది శాశ్వతమైనది
ఆ పరమాత్మతో భక్తి పరిచయమే...
కడకు కడలిలో కలిసే నదిలా ఆత్మ
ఆ పరమాత్మలో లీనమై పోవాల్సిందే.

రచన: కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

## బుజ్జిగాడి ప్రేమ కథ!



బుజ్జిగాడు మా పక్కింటి కుర్రాడు!
ఎత్తుకు తగ్గ లావు,చామన చాయ!
అందానికి అరవై మార్కులు వేయవచ్చు!
అదేదో కాలేజీలో మొదటి సంవత్సరం!
ఎవరిదో నా వెనక ఒక గొంతు!
ఆపవయ్యా స్వామీ ఉపోద్ఘాతం!

చూశాడండీ మనవాడు పక్కింటి అమ్మాయిని!
ఉరకలేసే వయసూ,ఊరుకోని మనసూ!
షరా మామూలే దభాల్న పడ్డాడు! అదే ప్రేమ ప్రవాహంలో!
అసలే సిగ్గరి! పైగా పండిత పుత్రః సార్థకత!
పిల్ల తండ్రి చండ శాసన ముండావాడు తెలుగు మాస్టారు?
ఇక చూడాలి మనవాడి ప్రేమ లేఖ ప్రహసనం!

చెప్ప మరచాను ఇతగాడి మిత్ర బృందం వివరాలు!
ఒకడు ప్రవరాఖ్యుడు,మరొకడు భగ్న ప్రేమికుడు!
మరొకడు దుష్యంతుని రీతి పెళ్లి,మతి మరుపు!
పాపం మా బుజ్జిగాడు కోతల రాయుడు.రాతలో మందం!
తెలుగు ఆ మాత్రం! ఆంగ్లమా! పెన్ను కదిలితే ఒట్టు!
తెగించి చెప్ప లేదు! లేఖ మొదలెట్టా లేదు!

నమ్మరు గానీ మీరు, అమ్మాయి ఎదురైతే
తప్పుకోవటమే గానీ సుతరామూ తల ఎత్తడు!
ఏ హంస వస్తుందో! ఏ చిలక కలుపుతుందో
ప్రేయసిని మా బుజ్జి గాడితో!

రచన:
బాచిరాజు సత్యనారాయణ రావు,
(బా. స.రా)
విజయవాడ.

## ప్రముఖ సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో కవిసమ్మేళనంలో కవి అయ్యలసోమయాజుల




నలుబది అరేండ్లయి ప్రతి బుధవరం విశాఖపట్నం లోని ప్రముఖ సాహితీ సంస్థ సహృదయ సాహితీ ఆధ్వర్యంలో స్థానిక ప్రిజం కళాశాలలో నిర్వహించిన కవి సమ్మేళనం లో కవి, రచయిత సాహిత్యరత్న ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్ 'మాతృత్వాన్ని మరిచేవెందుకు?' అని సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న మాతృమూర్తి ఇంటర్ చదివే పిల్లలతో సహా రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురించి ఆర్ద్రతతో కవితాగానం చేసారు ముఖ్య అతిధిగా ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ దామెర వెంకట సూర్యారావు గారు, విశిష్ట అతిథిగా కవి, విశ్లేషకులు శ్రీ బండి సత్యనారాయణ గారు వ్యవస్థాపకులు సాహితీవేత్త శేఖరమంత్రి ప్రభాకర్ గారు ఆధ్వర్యంలో జరిగిన సరస్వతీ సభలో డాక్టర్ కొచ్చెర్లకోట సత్యనారాయణ మూర్తి గారు డాక్టర్ వినయ భూషణ్, భాగవతుల సత్యనారాయణ మూర్తి,కవి చిన సూర్యనారాయణ, వేదుల వాసుదేవరావు,కుప్పిలి భీమేశ్వరరావు, వేదుల కామేశ్వర శర్మ మరియు సాహితీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

**చట్టం సాహితీ లోకం** 95814 19999

## అపురూపవతి అచ్చర రంభ



దేవ దానవులు చేసిరి క్షీర సాగర మథనము,
దేవ నర్తకి సౌందర్యవతి రంభ అందున ఆవిర్భావము!

అతిలోక సుందరి గాదే అప్సరస రంభ,
అంద మందు అందరు పొగడెడి అపురూప లావణ్యవతి రంభ!

ఇంద్ర సభలో రంభ అచ్చరల రాణి,
ఇనుమడించిన అచ్చెరువును కలిగించు సకల కళల రాణి!

ధనపతి కుబేరుని కుమారుడు నలకూబరుని సతి,
దశకంఠునిచే బలత్కారము చేయబడ్డ అందాల యింతి!

చతుఃషష్టి కళ లందున రంభ పొందిన నైపుణ్యము,
చతుర్భువనము లందున అందకత్తె అనెడి అద్భుత నామము!

రావణుని శాపమునకు అసలైన కారణమైన అప్సరస,
రంభయే మునుల తపోభంగము చేసి పొందెను శాపాల వరుస!


విశ్వామిత్ర ముని కోపమునకు కారణమైన దేవనర్తకి,
విప్రునిచే శాపవిముక్తి పొందిన నాక నర్తకి!

తెలుగు జాతీయము గాదే తా వలచినది రంభ యని,
తెలుగు ప్రబంధ నాయికలను మించిన అందము గల యింతి యని!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

**చట్టం సాహితీ లోకం** 95814 19999

## "అనంత జలనిధి"




అంత అద్భుతసృష్టి గురించి
ఎంత రాసినా సరిపోతుందా?
భూగ్రహంపై మూడొంతులమయం
జలదరిపజేసే తన లవణజలమే!
త్రాగుటకు ప్రత్యక్షంగ పనికిరాకున్నా
భువిలో తొలిజీవి ఆవిర్భావ స్థలమదే!
మధ్యలో నిర్దిష్ట విభజనరేఖలు లేకున్నా
మన సౌలభ్యంకై పంచనామాలతో ఉన్న
జలనిధులన్నీ ఆశ్చర్యపరిచేవే ఐనా
పేరు'లోన 'పసి'దనుపించు కడలి గురించి
అవగతమైతే చాలు హడలెత్తిపోవాల్సిందే

సప్త ఖండాలను మించిన వైశాల్యంతో
ఎవరెస్ట్ శిఖరాన్నైనా ముంచగల అఖాతాలతో
లోకమంతా కనరానన్ని వైవిధ్యజీవులతో
ఊరంత ఓడలను సైతం చీమంతగా
గర్భాన దాచి ఉంచగల నిబ్బరతతో
అలలతోనే నేలవాతావరణాన్ని శాసించే
బలమైన ప్రవాహపంజాల 'జల రక్కసి'

జీవనదులను తనలో లీనం చేసుకున్నా
సహజగుణాన్ని కోల్పోని స్థితప్రజ్ఞాశాలి
పొట్టలో అగ్నిపర్వతాలు మండుతున్నా
పైకి ప్రశాంతమనిపించే అద్భుత భూవైచిత్రి
భూగోళాన సుమారు సగం విస్తీర్ణముండి
భూజనుల అవసరాల తీర్చే జల సింధువు
జీవబంధువు అనంత జలనిధి 'పసిఫిక్ మహాసముద్రం'

:: వల్లాల విజయలక్ష్మి ఆలేరు

## వార్మప్ మ్యాచులో అభిషేక్ శర్మ మధ్యలోనే ఎందుకు వెనుదిరిగాడు?

టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవ్వకముందే టీమిండియా తన పదును చూపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 వేటను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టును 210 పరుగులకే కట్టడి చేసి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఫలితం కంటే కూడా భారత ఓపెనర్ల ప్రదర్శన, వారు తీసుకున్న నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. భారత ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఇషాన్ కిషన్ సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 20 బంతుల్లోనే 2 ఫోర్లు, 7 భారీ సిక్సర్ల సాయంతో 53 పరుగులు చేసి హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. అయితే తను మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, జట్టులోని ఇతర ఆటగాళ్లకు కూడా ప్రాక్టీస్ లభించాలనే ఉద్దేశంతో 5.4 ఓవర్ల వద్దే రిటైర్డ్ అవుట్?గా వెనుదిరిగాడు. సాధారణంగా వార్మప్ మ్యాచ్‌లలో బ్యాటర్లు తమ ప్రాక్టీస్ పూర్తయినట్లు భావిస్తే ఇతరులకు అవకాశం ఇచ్చేందుకు ఇలా చేస్తారు. ఇషాన్ ఇన్నింగ్స్ చూస్తుంటే వరల్డ్ కప్‌లో అతను సృష్టించబోయే విధ్వంసం ఎలా ఉండబోతుందో క్లియర్‌గా అర్థమవుతోంది. మరోవైపు, పవర్ హిట్టర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో కాస్త తడబడ్డాడు. సాధారణంగా తొలి బంతి నుంచే విరుచుకుపడే అభిషేక్, ఈ మ్యాచ్‌లో బంతిని సరిగ్గా టైమ్ చేయలేకపోయాడు. ఒకవైపు ఇషాన్ కిషన్ బౌలర్లను చీల్చిచెండాడుతుంటే, అభిషేక్ మాత్రం పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డాడు. కేవలం 18 బంతుల్లో 24 పరుగులు (3 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే చేసిన తర్వాత, తను అనవసరంగా బంతులను వృథా చేస్తున్నానని భావించిన అభిషేక్ శర్మ, పెవిలియన్ వైపు అడుగులు వేశాడు.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా అతను నిలిచాడు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్, హరారేలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఐసీసీ పురుషుల అండర్-19 ప్రపంచ కప్ 2026 సెమీఫైనల్‌లో భారతదేశం తరపున ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. 33 బంతుల్లో 68 పరుగుల ఇన్నింగ్స్‌లో అతను నాలుగు సిక్సర్లు బాదాడు. సూర్యవంశీ నాలుగు సిక్సర్లతో అండర్-19 ప్రపంచ కప్‌లో అతని మొత్తం 15 సిక్సర్లు బాదారు, సంజు సామ్‌సన్ 13 గౌరవ్ ధీమాన్ 12 సిక్సర్ల రికార్డు కంటే మూడు ఎక్కువ. భారతదేశం సెమీఫైనల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 014 టీ20 ప్రపంచ కప్‌లో సంజు సామ్‌సన్ భారతదేశం తరపున ఆరు మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టగా, ధీమాన్ రెండు ఎడిషన్‌లలో (2004, 2006) 13 మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, అండర్-19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన సామ్ సన్ రికార్డును బద్దలు కొట్టడంతో పాటు, అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో భారత జట్టు తరపున అత్యధిక సిక్సర్లు బాదిన మాజీ రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు న్యూజిలాండ్‌కు చెందిన ఫిన్ అలెన్, దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రూయిస్ పేరిట ఉంది. అలెన్ రెండు ఎడిషన్లలో (2016, 2018) న్యూజిలాండ్ తరపున 12 మ్యాచ్‌లు ఆడి 18 సిక్సర్లు బాదగా, 2022 ఎడిషన్‌లో బ్రూయిస్ 18 సిక్సర్లు బాదాడు. ఫైనల్‌లో వైభవ్ అలెన్ రికార్డును బద్దలు కొట్టగలడు. అతనికి ఇప్పుడు నాలుగు సిక్సర్లు అవసరం. ఐసిసి పురుషుల అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు బ్రూయిస్ పేరుపై ఉంది. 2022 అండర్-19 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా తరపున ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఆరు మ్యాచ్‌ల్లో 18 సిక్సర్లు కొట్టాడు. బుధవారం 311 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సూర్యవంశీకి బ్లూ జట్టు 50 పరుగుల మార్కును దాటడానికి కేవలం 24 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. అతను ఆరోన్ జార్జ్‌తో కలిసి 9.3 ఓవర్లలో మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించాడు.

# భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదు

### భారత్‌తో మ్యాచ్ బహిష్కరణపై పాక్ ప్రధాని



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌లో ఆడబోమని పాక్ ఇప్పటికే స్పష్టం చేసింది. టోర్నీలోని మిగతా మ్యాచ్‌లు ఆడతామని, ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు దాయాది దేశం ప్రకటించింది. అయితే తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా భారత్?తో తాము మ్యాచ్ ఆడబోమని తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్?లో జరిగిన ఫెడరల్ క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'టీ20 వరల్డ్‌కప్ విషయంలో మేం స్పష్టమైన వైఖరి తీసుకున్నాం. భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. అయినా ఇది సరైన నిర్ణయమే' అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. అంతకుముందు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఎలాంటి కారణం చెప్పకుండా భారత్?తో జరిగే మ్యాచ్?లో తమ జట్టు మైదానంలోకి దిగదు అని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్? వేదికగా ప్రకటించింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగే గ్రూప్-దశ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ నిర్ణయించిందని తెలిపింది. ఈ ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'ఎంపికచేసుకుని మ్యాచ్‌లు ఆడటం గ్లోబల్ టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధం. అన్ని అర్హత పొందిన జట్లు షెడ్యూల్ ప్రకారం ఆడాల్సిందే. ఇది క్రికెట్ సమగ్రత, న్యాయం, పోటీ తత్వాన్ని దెబ్బతీస్తుంది. జాతీయ విధాన విషయాలలో ప్రభుత్వాల పాత్రలను ఐసిసి గౌరవిస్తుంది. అయినప్పటికీ ఈ నిర్ణయం ప్రపంచ క్రీడకు లేదా పాకిస్థాన్?లోని లక్షలాది మంది అభిమానుల సంక్షేమానికి అనుకూలంగా లేదు. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన సొంత దేశంలో క్రికెట్‌కు ఉన్న ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఐసిసి ఆశిస్తోంది. ఎందుకంటే ఇది ప్రపంచ క్రికెట్ పర్యావరణ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పీసీబీ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని ఆశిస్తున్నాం' అని ఐసీసీ పేర్కొంది. భద్రతా కారణాలంటూ భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. భారత్?లో భారత్?లో జరగాల్సి ఉన్న తమ మ్యాచ్?ల ?వేదిక మార్చాలని కోరింది. అయితే దీనిని ఐసీసీ తోసిపుచ్చింది. షెడ్యూల్ ప్రకారమే బంగ్లాదేశ్? జట్టు భారత్?లో మ్యాచ్?లు ఆడాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ఐసీసీ స్కాట్లాండ్‌ను ప్రత్యామ్నాయ జట్టుగా తీసుకుంది. వరల్డ్ కప్ చరిత్రలో జట్లు ఆడటానికి నిరాకరించడం ఇది మొదటిసారి కాదు. 1996లో భద్రతా కారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్ట్?ఇండీస్ జట్లు శ్రీలంకలో ఆడేందుకు నో చెప్పాయి. 2003లో ఇంగ్లాండ్ జింబాబ్వేతో, న్యూజిలాండ్ కెన్యాలో ఆడేందుకు నిరాకరించాయి. ఆ సమయాల్లో కూడా ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రత్యర్థి జట్లకే పాయింట్లు కేటాయించారు. ఇటీవల జింబాబ్వే, న్యూజిలాండ్ అండర్ 19 జట్లు కూడా ఇదే తరహాలో తప్పుకున్నప్పుడు ఐసీసీ కఠినంగానే వ్యవహరించింది. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ప్రసారదారులకు, స్పాన్సర్లకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. 2012 నుండి ఐసీసీ కావాలనే ఈ రెండు జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచుతూ వస్తోంది. ఇప్పుడు పాక్ బహిష్కరణ వల్ల కేవలం పాయింట్లే కాకుండా క్రికెట్ ప్రపంచానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. పరుగులు, వికెట్లతో తేలాల్సిన ఈ మ్యాచ్ ఇప్పుడు నిబంధనల పుస్తకాలతో ముగియనుండటం క్రికెట్ ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది. ఇక పాక్ తీసుకున్న ఈ రిస్క్ ఆ జట్టు భవిష్యత్తును ప్రమాదంలో పడేలా ఉంది. మరి ఐసీసీ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

# వరల్డ్‌కప్ ఆడడం నా కల

### టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ



టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ రీ ఎంట్రీలో దుమ్ము దులిపేశాడు. గతేడాది డిసెంబర్?లో గాయపడ్డ తిలక్, ఇటీవలే కోలుకొని టీమ్‌ఇండియా వరల్డ్?కప్? జట్టుతో చేరాడు. వచ్చీ రాగానే బుధవారం సౌతాఫ్రికాతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్?లో మెరుపులు మెరిపించాడు. 19 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తన రికవరీ గురించి మాట్లాడాడు. తాను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదని అన్నాడు. దీనికి ఎంతగానో తోడ్పడిన బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?కు తిలక్ థాంక్స్ చెప్పాడు. ఈ మేరకు బీసీసీఐ అతడు మాట్లాడిన వీడియోను షేర్ చేసింది. 'నిజాయితీగా చెప్పాలంటే, నేను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదు. ఇందుకు బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?కు ధన్యవాదాలు. ప్రపంచ కప్‌లో ఆడటం నా డ్రీమ్ అని ఎప్పుడూ చెబుతుంటాను. నేను మైదానంలోకి రాగేనే అందరూ 'తిలక్ తిలక్' అని అరుస్తున్నారు. అది నేను అస్సలు ఊహించలేదు. ఆ మూమెంట్?ను నేను నిజంగా ఆస్వాదించా. నేను నడుస్తున్నప్పుడు అది నాకు ఉత్సాహాన్నిచ్చింది. ఇషాన్, అభిషేక్?తోపాటు మిగిలిన వాళ్లు బ్యాటింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించాను. అందుకే నేనూ భారీ షాట్లు కొట్టగలనని అనిపించింది' అని తిలక్ వర్మ అన్నాడు. 'వార్మప్ మ్యాచ్‌కు ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని నేను ఊహించలేదు. స్టేడియం పూర్తిగా నిండిపోయింది. ఇది కేవలం వార్మప్ గేమ్. అయినప్పటికీ అద్భుతంగా అనిపించింది. అందరికీ ధన్యవాదాలు. వాతావరణం నిజంగా అద్భుతంగా ఉంది' అని తిలక్ పేర్కొన్నాడు. వార్మప్ మ్యాచ్‌లో భారత్? తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో టీమ్‌ఇండియా 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ - అభిషేక్ శర్మ జట్టుకు మంచి పునాది వేశారు. వీళ్ల విధ్వంసానికి టీమ్‌ఇండియా తొలి ఆరు ఓవర్లలో 80/1కి స్కోర్?తో పటిష్ఠ స్థితికి చేరుకుంది. ఇషాన్ కేవలం 20 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అన్రీచ్ నోకియా వేసిన ఓ ఓవర్లో ఇషాన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు. ఇక తిలక్ వర్మ (45 పరుగులు: 19 బంతుల్లో; 3ఇ4, 3ఇ6), అక్షర్ పటేల్ (35 పరుగులు నాటౌట్; 23 బంతుల్లో 2ఇ4, 2ఇ6), సూర్యకుమార్ (30 పరుగులు; 16 బంతుల్లో 2ఇ4, 2ఇ6), హార్దిక్ పాండ్య (30 పరుగులు; 10 బంతుల్లో 2ఇ4, 3ఇ6), అభిషేక్ (24 పరుగులు; 18 బంతుల్లో 3ఇ4, 1ఇ6) ఆకట్టుకున్నారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 7 వికెట్లకు 210 పరుగులే చేయగలిగింది. ట్రిస్టన్ స్టబ్స్ (45 నాటౌట్ పరుగులు; 21 బంతుల్లో 1ఇ4, 4ఇ6) టాప్ స్కోరర్. రికిల్‌టన్ (44 పరుగులు; 21 బంతుల్లో 4ఇ4, 3ఇ6) రాణించాడు.

# పాక్ తో ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు

### టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




మరో రెండు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. అయితే.. ఈ మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాక్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ ప్రభుత్వ నిర్ణయం కారణంగా భారత్, పాక్ మ్యాచ్ పై అనిశ్చితి ఏర్పడింది. తాజాగా భారత్‌తో మ్యాచ్ ఆడమని పాక్ ప్రభుత్వ ప్రకటనపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడమని తాము ఎన్నడూ చెప్పలేదన్నాడు. ఆ జట్టుతో మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళతామన్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫ్లైయిన్ టికెట్స్ కూడా బుక్ అయ్యాయని తెలిపాడు. సూర్యకుమార్ ఏం మాట్లాడంటే.. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము వారితో (పాక్) ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు. మా విమానాలు బుక్ అయ్యాయి. మేము కొలంబోకు వెళ్తున్నాము. మేం మొదట యూఎస్‌తో ఆ తరువాత నమీబియాతో ఆడతాం. ఆ తరువాత కొలంబో వెళతామని సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడమని మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ప్రధాన షెహబాబ్ షరీఫ్ తెలిపారు. దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంతో బీసీసీఐకి ఎలాంటి సంబంధం లేదన్నాడు. ఐసీసీనే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి తాము కట్టుబడి ఉంటామన్నాడు.

# తీవ్రంగా గాయపడ్డ బెన్ స్టోక్స్




ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాక్టీస్‌లో బాల్ తగలడంతో తన ముఖానికి గాయమైందని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫొటోను షేర్ చేశాడు. అందులో బెన్ స్టోక్స్ కన్ను బాగా వాచిపోవడంతో పాటు పెదవి, ముక్కుకు గాయమైనట్లు కనిపిస్తోంది. ఈ ఫొటోకు స్టోక్స్ 'బంతి పరిస్థితి ఎలా ఉందో మీరు చూడాలి'అని నవ్వుతూ ఉన్న ఎమోజీతో క్యాప్షన్‌గా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ మీడియా కథనాల ప్రకారం.. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్టోక్స్‌కు ఈ గాయం కాలేదని తెలుస్తోంది. తన సహచర ఆటగాళ్లతో పక్కన నిలబడి ఉన్న సమయంలో ఆకస్మాత్తు వచ్చిన బంతిని స్టోక్స్ గమనించలేదని, అది నేరుగా అతని ముఖం కుడి వైపున బలంగా తాకినట్లు సమాచారం. స్టోక్స్ ఇప్పటికే యాషెస్ సిరీస్‌లో అయిన గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టోక్స్.. కేవలం టెస్ట్ ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ గాయం నుంచి స్టోక్స్ త్వరగా కోలుకోవాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. యాషెస్ సిరీస్‌లో ఎదురైన ఘోర పరాజయం (4-1) తర్వాత బెన్ స్టోక్స్ కెప్టెన్సీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జట్టు ప్రదర్శన ఇంత దారుణంగా ఉన్నా, తన ఆటగాళ్లను స్టోక్స్ వెనుకేసుకురావడంపై దిగ్గజ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

'జోష్ టంగ్, బ్రైడన్ కార్సేలు నిలకడగా బౌలింగ్ చేశారని స్టోక్స్ మెచ్చుకోవడం చూస్తుంటే నాకు రాయ్ కీన్ (ఫుట్‌బాల్ దిగ్గజం) గుర్తొచ్చాడు. రోజంతా జట్టు కోసం కష్టపడటం అనేది ఒక ఆటగాడి బాధ్యత. అలా చేయలేనప్పుడు మీరు తప్పు క్రీడను ఎంచుకున్నట్లే' అని ఘాటుగా విమర్శించారు. యాషెస్ ఐదో టెస్ట్ తర్వాత స్టోక్స్ తన జట్టుకు అండగా మాట్లాడాడు. 'మా ప్రయత్నాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. కేవలం వ్యూహాలను అమలు చేయడంలో విఫలమవ్వడం వల్లే ఓడిపోయాం. ఈ పర్యటనలో మేము చాలా క్యాచ్‌లు వదిలేశాం. అది మాకు భారీ నష్టాన్ని చేకూర్చింది. కానీ జట్టు నిబద్ధతను, శక్తిని నేను తప్పుబట్టలేను. మేము బాగా ఆడలేదని మాకు తెలుసు, ఆ బాధ్యతను మేము స్వీకరిస్తాం. అయితే ఆటగాళ్ల చిత్తశుద్ధిని ఎవరూ శంకించకూడదు.'అని స్టోక్స్ చెప్పుకొచ్చాడు.




## బన్సాలీ మూవీ.. దో దీవానే షెహర్ మే'




బాలీవుడ్ స్టార్ నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సిద్దాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'దో దీవానే షెహర్ మే'. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రయూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అరేంజ్డ్ మ్యారేజ్ సెటప్‌లో కలిసిన ఇద్దరు వ్యక్తులు (శశాంక్ మరియు రోష్ని) మధ్య చిగురించిన ప్రేమ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. శశాంక్ (సిద్దాంత్) తన ఉచ్చారణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రోష్ని (మృణాల్) తన అందం విషయంలో బాధపడుతూ ఉంటుంది. ఇద్దరు అసంపూర్ణమైన వ్యక్తులు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకున్నారనేదే ఈ సినిమా. నేటి తరం యువత ప్రస్తుతం ఎదుర్కొంటున్న అభద్రతా భావం, ఒత్తిడి, నిజమైన ప్రేమ వెతుకులాటను ప్రతిబింబించేలా ఈ సినిమాను దర్శకుడు రవి ఉద్యవార్ తెరకెక్కించాడు. తెలుగులో 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌కు పరిచయం అవుతుండటం విశేషం. భన్సాలీ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఇలా అరుణ్, జాయ్ సేన్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.

## మరో జన్మంటూ ఉంటే..దరశకుడిగా పుట్టను: గుణశేఖర్


బలమైన కథలు, భారీ సెట్స్‌లకు పెట్టింది పేరు దర్శకుడు గుణశేఖర్. 'బాల రామాయణం' 'చూడాలని ఉంది', 'ఒక్కడు'లాంటి సినిమాలతో సత్తా చాటిన ఆయన ఇప్పుడు ఈతరం కథతో 'యుఫోరియా' ను తెరకెక్కించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా 'మరో జన్మంటూ ఉంటే దర్శకుడిగా పుట్టను' అని ఇటీవల వ్యాఖ్యానించారు. 'డైరెక్టర్‌గా ప్రతిభ చాటిన మీరు అలా ఎందుకు అనాల్సి వచ్చింది? ట్రోలింగ్ కారణమా?' అని గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ విలేకరి ప్రశ్నించగా.. గుణశేఖర్ సమాధానమిచ్చారు.ట్రోలింగ్ సమస్య కాదు. అది ఎప్పుడూ ఉంటుంది. ఓ దర్శకుడి ఒత్తిడి గురించి చెబుతూ ఆ మాట అన్నాను. డైరెక్టర్ సీటులో కూర్చున్న ఎవరికైనా స్ట్రెస్ తప్పదు. ఏ ఉద్యోగంలోనైనా తృప్తి ఉంటుందిగానీ దర్శకులకు ఉండదు. తృప్తి ఉంటేనే కంటినిండా నిద్రపడుతుంది. అలాంటి నిద్రను 1992లో వదిలేసిన నేను ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నా. మళ్లీ హాయిగా వచ్చే జన్మలోనే నిద్రపోవాలన్న ఉద్దేశంతో డైరెక్టర్‌గా పుట్టను అని అన్నాను' అని వివరణ ఇచ్చారు. భూమిక, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. తాజా ప్రెస్‌మీట్‌లో భూమిక, గుణశేఖర్ కుమార్తె, నిర్మాత నీలిమ గుణ తదితరులు పాల్గొన్నారు. విలేకరులతో 'యుఫోరియా' టీమ్ పంచుకున్న విశేషాలివీ..

హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను యథాతథంగా తెరపైకి తీసుకొచ్చారన్న టాక్ వినిపిస్తోంది. ముందుగా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీయాలని నిర్ణయించుకున్నా. కానీ, కథ రాయడం మొదలుపెట్టాక అన్ని నగరాల్లోనూ, విదేశాల్లోనూ అలాంటి ఘటనలు జరిగాయి. ఈ సినిమాలోని సీన్స్ వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలను గుర్తుచేస్తాయన్నారు.

---------



# అట్లీ, అల్లు అర్జున్ మూవీ రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పుడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది.



ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భలతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్యకృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ , రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.



## నేటి నుంచి ఓటిటిలోకి రాజాసాహెబ్





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్-కామెడీ మూవీ 'ది రాజాసాబ్' ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్స్టెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.

-----

## 16 ఏళ్ల లోపు వారిని సోషల్ మీడియాకు దూరం చేయాలి

### అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై సోనూసూద్ ఆందోళన



సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువతను, చిన్నారులను పెను ప్రమాదంలోకి నెడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఆన్‌లైన్ గేమింగ్ కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ తీవ్రంగా స్పందించారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలని గతంలోనే కోరిన ఆయన.. ఈ తాజా ఘటన నేపథ్యంలో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.'ఘజియాబాద్‌లో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. వారు హింసకో, పేదరికానికో బలవ్వలేదు.. ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ వ్యసనం సృష్టించిన కనిపించని ఒత్తిడికి బలైపోయారు. నేను మళ్ళీ చెబుతున్నాను.. చదువు కోసం తప్ప, మిగతా అన్ని విషయాల్లో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌లను నిషేధించాలి. బాల్యానికి కావాల్సింది సరైన మార్గదర్శకత్వం, ప్రేమ.. అంతే కానీ అల్గారిథమ్స్, స్క్రీన్లు కాదు. ఇది ఎవరినో నిందించడం కోసం కాదు, మన పిల్లలను కాపాడుకోవడం కోసం చేస్తున్న విజ్ఞప్తి. ఈ ఘటనను మరో వార్తగా చూసి మర్చిపోవద్దు.. ఇప్పుడైనా స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది'. అంటూ సోనుసూద్ రాసుకోచ్చాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999